విశాలాంధ్ర
పార్వతీపురం మన్యం

విశాలాంధ్ర
అల్లూరి సీతారామరాజు
గురువారం 17, జూలై 2025

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

అరకు ఎంపీ తనుజారాణి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: నియోజకవర్గంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను తనవంతుగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అరకు పార్లమెంటు సభ్యులు డాక్టర్ తనూజారాణి అన్నారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు తో కలసి సమావేశమై గ్రీవెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని బెలగాం రైల్వే గేటు సమస్యపై డి అర్ ఏం తో ఫోన్ లో మాటలాడి సమస్యకు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అరకు పార్లమెంట్ సభ్యులు గుమ్మ తనుజరాణి బుధవారం స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు క్యాంప్ కార్యాలయం వద్ద పార్వతీపురం మండలం ప్రజా ప్రతినిదులు నాయకులుతో కలసి సమావేశమై ప్రజా సమస్యలపై చర్చించడం జరిగింది.వివిధ గ్రామాల ప్రజా ప్రతినిదులు, నాయకులు వారి గ్రామాలలో ఉన్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలు విన్న ఎంపీ తప్పక వాటి పరిష్కారానికి కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. అలానే బెలగాం ప్రాంతంతో పాటు బాలగుడబ చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు ఎన్నోయేళ్ళ నుంచి ఎదుర్కొంటున్న బెలగాం రైల్వే గేటు మూలంగా తామంతా చాలా ఇబ్బంది పడుతున్నాము అని బాలగుడబ మాజీ సర్పంచ్ జిల్లా పార్టీ అధికా ప్రతినిధి సత్యం నాయుడు ఎంపీ దృష్టికి తీసుకు రాగా వెంటనే స్పందించి ఆమె రైల్వే డి అర్ ఏం కి ఫోన్ చేసి సమస్యను వారికి వివరించడంతో పాటు సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ బి రవికుమార్, సిద్దా జగన్నాధం, వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ ప్రతినిదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుచ్చిమిలో శానిటేషన్ కార్యక్రమాలను పరిశీలించిన ఎంపీడీఓ ,డిప్యూటీ ఎంపీడీవోలు

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామంలోని శాని టేషన్ కార్యక్రమాలను ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మలు బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలో కాలువల్లో పేరుకుపోయిన చెత్త నిలువలను తొలగించాలన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీలో ప్రభుత్వం తెలియజేస్తున్న కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. రక్షిత మంచినీటి పథకాలను పరిశీలించి, క్లోరినేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

బోను మరణం పార్టీకు తీరని లోటు: అరకు ఎంపీ తనూజా రాణి

విశాలాంధ్ర -పార్వతీపురం రూరల్: పార్టీ ఆవిర్భావం నుంచి క్రమశిక్షణ గల కార్యకర్తగా, నాయకుడిగా ఎదిగిన బోను రామినాయుడు అకాల మరణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని, అటువంటి నిబంధన గల నేతను కోల్పోవడం బాధాకరమని అరుకు ఎంపీ తనూజారాణి అన్నారు. మండలంలోని కృష్ణ పల్లి పంచాయతీ సర్పంచ్ బోను రామినాయుడు ఇటీవల ఆరోగ్యంతో మృతిచెందిన సంగతి తెలిసిందే. బుధవారం ఆ కుటుంబాన్ని స్థానిక మాజీ ఎమ్మెల్యే జోగారావు తో కలిసి ఎంపీ పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా రామినాయుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో ఆయన చేసిన విశేష సేవలను గుర్తు చేసుకున్నారు. అన్ని విధాలుగా, పార్టీ పరంగా మృతిని కుటుంబానికి ఆదుకుంటామని భరోసా కల్పించారు. రాజకీయంగా అనేక ఇబ్బందులకు గురి చేసిన మనోధైర్యంతో వైయస్సార్ పార్టీని వీడలేదని , చివరి శ్వాస వరకు పార్టీలో ఉంటూ ప్రజలకు ఎంతో సేవ చేసిన ఇటువంటి వ్యక్తిని కోల్పోవడం విచారకరమని మాజీ ఎమ్మెల్యే జోగారావు కన్నీటిపర్యత్తమయ్యారు. కుటుంబాన్ని ఓదార్చిన వారిలో ఎంపీపీ , జడ్పిటిసి ఎంపీటీసీలు , మండల పార్టీ అధ్యక్షులు గ్రామస్తులు ఉన్నారు.

నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టండి

ఎమ్మెల్యే విజయ్ చంద్ర



విశాలాంధ్ర-పార్వతీపురం: తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,టీడీపీ జాతీయ కార్యదర్శి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని మూడుమండ లాల్లోను,పార్వతీపురం పురపాలక సంఘంలో లక్ష్యాలుమేరకు నిర్వహించి, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎన్డీఏ ప్రభుత్వం గతఏడాది పాలనలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను తెలియజేస్తూ వారికి కావలసిన అవసరాలను కూడా అడిగి తెలుసుకోవాలన్నారు. పార్టీలో వివిధ స్థాయిలో ఉన్నటువంటి నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఈకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి పూర్తి చేయాలన్నారు.మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, క్రియాశీలకనేతలు, క్లస్టర్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జీలు దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.

సీజనల్ జ్వరాల నియంత్రణకు చర్యలు

పిఓ ఐటిడిఏ అశుతోష్ శ్రీవాత్సవ



విశాలాంధ్ర -బెలగాం: సీజనల్ జ్వరాల నియంత్రణకు కార్యాచరణపై పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ వైద్యారోగ్యశాఖ అధికారులతో మంగళ వారం సమీక్ష జరిపారు. మలేరియా ప్రభావిత గ్రామాల్లో విస్తృతంగా నియంత్రణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి అందుబాటులో ఉన్న అన్ని మాధ్యమాలను వినియోగిం చాలన్నారు. ముఖ్యంగా గ్రామీణులకు కళాజాత, మొబైల్ వాహనం ద్వారా వీడియో ప్రదర్శన కార్యకమాలు ఎక్కువగా ఆకట్టుకుంటాయని, తద్వారా సులభంగా అవగాహన కల్పించవచ్చని అందుకు సంబంధించి ఆయా గ్రామాల వారీగా రోజువారీ కార్యక్రమ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అవగాహన పోస్టర్లు గ్రామాల్లో ప్రదర్శించాలన్నారు. క్షేత్రస్థాయిలో జ్వర నిర్ధారణ పరీక్షలు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. మలేరియా మందుల కొరత ఎక్కడైనా ఉంటే తమ దృష్టి తీసుకురావాలన్నారు. ఫ్రైడే డ్రైడే, దోమల మందు పిచికారీ పకడ్బందీగా చేపట్టాలన్నారు. జ్వరాలు గుర్తించడంలో జాప్యం ఉండరాదన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డా. ఎస్. భాస్కరరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. పద్మావతి, జిల్లా ప్రోగ్రాం అధికారులు డా. టి. జగన్ మోహనరావు, డా. రఘు కుమార్, డా. కౌశిక్, కన్సల్టెంట్ రామచంద్ర ఉన్నారు.

ఎమ్మెల్యే విజయ్‌చంద్రను కలిసిన నటుడు ఆర్.నారాయణమూర్తి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రను ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు, నిర్మాత ఆర్. నారాయణమూర్తి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పార్వతీపురంలోని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర నివాసంలో కలిసి తాను రూపొందించిన సినిమా యూనివర్సిటీ, పేపర్ లీక్, ఆగస్టు 22న రిలీజ్ కానుందని సినిమా విజయవంతం అయ్యేందుకు సహకరించాలని నారాయణమూర్తి కోరారు. సినీ ప్రమోషన్లో భాగంగా రాజకీయ సామాజిక వర్గ పెద్దలను కలిసి యూనివర్సిటీ పేపర్ లీక్ చిత్రం గురించి వివరిస్తున్నట్లు నారాయణమూర్తి ఈ సందర్భంగా తెలిపారు. కాగా పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆర్.నారాయణమూర్తిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందించారు. సామాజిక దృక్పథంతో సినిమాలు నిర్మించే ఆర్ నారాయణమూర్తి తాజా సినిమా యూనివర్సిటీ పేపర్ లీక్ విజయవంతం కావాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆకాంక్షించారు. బొబ్బిలి వీణను ఎమ్మెల్యే విజయ్‌చంద్ర నారాయణమూర్తికు అందజేశారు.

ఆదివాసీ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-సీతంపేట: ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ఏకలవ్య పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అన్ని పాఠశా లల హెచ్ఎంలు, డిప్యూటీ వార్డెన్లు, పీడీలతో జూమ్ కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వచ్చే జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా మలేరియా జ్వరం వచ్చినట్టయితే వెంటనే సమీప ఆసుపత్రిలో చేర్పించాలని సూచించారు. ఎక్కడైతే మలేరియా పాజిటివ్ వస్తుందో వెంటనే ఐటీడీఏ కార్యాలయానికి సమాచారం అందించాలని అన్నారు.ప్రతి పాఠశాలలో మరుగుదొడ్లు శుభ్రంగా ఉండాలని అన్నారు. ఆర్వో ప్లాంట్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు వేడి నీరు అందించాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.చిన్నబాబు, డీడీ అన్నదొర, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, డిప్యూటీ వార్డెన్లు, పీడీలు తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనకు విశేష స్పందన

గిరిజనులతో మమేకమైన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

విశాలాంధ్ర-కొమరాడ: మండలం నాగవల్లి ఆవల ప్రాంతంలో ఉన్న గిరిజనులతో బుధవారం స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ గిరిజనులతో మమేకమయ్యారు అనంతరం జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటి మంచినీరు భాగంలో గుణతీలేస్ పంచాయతీ లాభేష్ 26 లక్షలతో కెమిశిల పంచాయతీ తులసి వలస మంచి 24 లక్షలు 2వేలు ట్యాంక్ అంచనా గ్రామంలో తాగునీటి ట్యాంకును ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది పూర్తయిన సందర్భంగా భాగంగా ప్రతి మాలమూర గిరిజన గ్రామానికి జల జీవనం మిషన్ ద్వారా మంచినీటి సదుపాయం కల్పిస్తామని ఆమె అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దేవ కోటి వెంకట నాయుడు పొట్లూరు వెంకట నాయుడు హిమ్మరక బలరాం ఎంపీడీవో ఏ రమేష్ మండల గ్రామీణ నీటి సరఫరా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే కామేశ్వరరావు మండల విస్తరణ అధికారి ఎం రాధాకృష్ణ విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు గిరిజన చట్టాలపై అవగాహన సదస్సు: పీవో

విశాలాంధ్ర-పార్వతీపురం : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.భార్గవి నేడు జీఓఎంఎస్ నెం.3, గిరిజనచట్టాలపై అవగాహన సదస్సును నిర్వహిస్తారని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. స్థానిక గిరిమిత్ర సమావేశ మందిరంలో ఈఅవగాహన సదస్సు ఉదయం జరుగుతుందని, సదస్సుకు ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలు, గిరిజన సంఘాలు, న్యాయవాదులు, ఎన్జీఓలు, ఇతర నాయకులు తదితరులు తప్పక హాజరుకావాలని పీఓ కోరారు.

పొగాకు వాడకంతో ఆరోగ్యానికి చేటు

ఐటిడిఏ పిఓ అశుతోష్ శ్రీవాత్సవ

విశాలాంధ్ర -పార్వతీపురం/బెలగాం : పొగాకుతో ఆరోగ్యంపై చూపే దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. పొగాకు నియంత్రణ కార్యక్రమం మాసోత్సవాల్లో బాగంగా పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా సంతకాల ప్రచారం కార్యక్రమాన్ని బుధవారం ఐటిడిఎ కార్యాలయంలో ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన బ్యానర్ పై ముందుగా ఆయన సంతకం చేసి అందరికీ పిలుపునిచ్చారు. అధికారులు,సిబ్బంది పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా సంతకాల చేశారు. కార్యక్రమంలో పిఓ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవనశైలి ఆకవర్చుకోవాలని ఆరోగ్యానికి చేటు కలిగించే దురలవాట్లుకు దూరంగా ఉండాలన్నారు.ప్రస్తుత జీవన విధానంలో పొగాకు వినియోగాన్ని నియంత్రించాల్సిన ఆవశ్యకత చాలా ఉందని,ఇప్పటికే పలు శాఖలు సమష్టిగా కృషి చేస్తున్నాయని, ప్రజలందరూ భాగస్వాములై ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాన్ని నిర్మించడంలో తోడ్పడాలన్నారు. సిగరెట్, బీడి, చుట్ట, ఖైనీ, గుట్కా మొదలగు పొగాకు ఉత్పత్తుల వినియోగంతో ఎంతో మంది క్యాన్సర్ మొదలగు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారని,అంతేకాక పర్యావరణంపై ప్రభావం చూపుతుందని వీటిని నియంత్రించడంలో అందరూ భాగస్వాములు కావాలని,ముఖ్యంగా యువతరం ముందడుగు వేయాలని కోరారు.అనంతరం అందరిచే పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కెవిఎస్ పద్మావతి,ఎన్సిడి జిల్లా ప్రోగ్రాం అధికారి డా టి. జగన్ మోహనరావు, ఐసిడిఎస్ పిడి కనకదుర్గ, ప్రోగ్రాం అధికారులు డా రఘుకుమార్,డా కౌశిక్,క్వాలిటీ కన్సల్టెంట్ డా రఘు,కౌన్సిలర్ భవాని,డెమో సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

మదర్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు నిర్వహణ కీలకం

కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదు, తల్లి జన్మనిస్తూ చనిపోకూడదు - శిశువు జన్మిస్తూ మరణించకూడదని, మదర్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు నిర్వహణ కీలకమని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ అన్నారు. మాతాశిశు మరణాలపై బుధవారం కలెక్టరేట్ సమావేశ. మందిరంలో సంబంధిత వైద్య ఆరోగ్య అధికారులతో సమీక్షా సమావేశ నిర్వహించారు. మార్చి 2025 నుండి నేటివరకు జిల్లాలో జరిగిన మాతా, శిశు మరణాలకు కారణాలు ఒకొక్కటి రికార్డులతో సంబంధిత మెడికల్ ఆఫీసర్స్ సంబంధిత ఆశా, ఎఎన్ఎమ్ లతో సమీక్షించారు. మరణాలకి కారణాలు ఆరాతీస్తూ ఇటువంటివి పునరావృతం కాకుండా ముందస్తూ చర్యలు చేపట్టాలన్నారు. కలెక్టర్ మెడికల్ రికార్ద్స్ పరిశీలించారు, ప్రతీ ఒక్కరికి మెడికల్ రికార్డ్స్ కీలకమని, మెడికల్ రికార్డ్ సక్రమంగా నిర్వహించడం లేదని, కావలసిన ఎంట్రీలు లేకపోవడం పై సంబంధిత మెడికల్ అధికారులకు వివరణ కోరారు. రికార్డుల ట్యాంపరింగ్ (వివరాలు మార్చడం) జరిగితే క్రిమినల్ కేసులు పెడతామని చెప్పారు. ఫ్యామిలి ఫిజిషియన్ క్యాంపులలో డాక్టర్ అందుబాటులో లేని యెడల సూపర్ వైజర్స్, యం.ఎల్.హెచ్.పి లు పాల్గొని క్యాంపు వివరాలను వైద్యధికారికి తెలియ జేయాలని తెలిపారు. గ్రామాలలో కాన్పునకు సిద్దంగా ఉన్న హై రిస్క్ గర్భవతులను సుఖ ప్రసవం కొరకు ఆసుపత్రికి తీసుకొని వెళ్ళడానికి 108 లేదా పి.హెచ్ సి అంబులెన్స్ లు అందుబాటులో లేని యెడల హెల్త్ కాల్ సెంటర్ 6303921374 కు ఫోన్ చేయాలని ఇది కుడా అందుబాటులో లేని ఎడలా పరిధి ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు అధికారి కి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలపాలని సూచించారు. అత్యవసర వైద్యం అందజేయడానికి రవాణాకి సంబంధించి 108, 104 వాహనాలను ముందస్తుగా ఏర్పాటు చేయనుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కీ సూచించారు. క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు హైరిస్క్ కేసులపై ప్రతీ 15 రోజులకి ఒక్కసారి నివేదికలు అందజేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. టి. విశ్వేశ్వర నాయుడు, జి.జి.హెచ్ పాడేరు హెచ్ ఓ డి డా. టి నరసింగరావు, గైనికలజిస్ట్ లు డా. సృజన, డా. సోభారాణి, డా వాసవి, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ భాయ్, మెడికల్ ఆఫీసర్స్, డి.పి.హెచ్.ఎన్.ఓ జి భులోకమ్మ, ఆశా వర్కర్స్ హాజరైయారు.

1/70 చట్టానికి తూట్లు : సీపీఐ

అరకులో ఆగని అక్రమ కట్టడాలు.

చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న పంచాయితీ అధికారులు

విశాలాంధ్ర -దుంబ్రిగుడ: 1/70 చట్టానికి వ్యతిరేకంగా అరకు సంతబయలులో జోరుగా అక్రమ కట్టడాలు కొనసాగుతున్నాయని సిపిఐ మండల కార్యదర్శి కె. సింహాచలం అన్నారు. మండలంలోని అరకు సంతబయలులో ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ1/70 చట్టానికి వ్యతిరేకంగా గిరిజన నేత రులు ఇష్ట రాజ్యాంగ స్థలాలు ఆక్రమించి శాశ్వతంగా నివాస గృహాలు నిర్మించుకుంటున్న పంచాయతీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని చెప్పారు. గిరిజన నేత రులు గిరిజనులను మధ్యపెట్టి బినామీపేర్లతో శాశ్వత నివాస గృహాలు, కిరాణా దుకాణాలు నిర్మించు కున్నప్పటికీ కూడా ఏ ఒక్క అధికారి కూడా ప్రశ్నించకపోవడం గమనార్హమని చెప్పారు. అరకు సంత బయలులో సంత మార్కెట్ స్థలాన్ని కూడా ఆక్రమించి మేడపైన మేడలు గిరిజన నేతరులునిర్మిస్తున్నారని చెప్పారు. కొంతమంది గిరిజన నేతరులు గిరిజన మహిళలను వివాహమాడి వారి పేర్ల మీద అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని చెప్పారు. 1/70 చట్టం ప్రకారం గిరిజననేతరుడు గిరిజన మహిళలకు వివాహమాడి వారి పేర్లు మీద అక్రమ నిర్మాణాలు చేపట్టిన చట్టానికి విరుద్ధమైన అని చెప్పారు. ఈ విషయంపై జిల్లా అధికారులు స్పందించి జోరుగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేయక తప్పదని హెచ్చరించారు.

గృహ నిర్మాణ శాఖ పీడీ బాబు నాయక్ బుధవారం సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-జిమాడుగుల: మండలంలో గృహ నిర్మాణ శాఖ పిడి బి బాబు నాయక్ బుధవారం సుడిగాలి పర్యటన చేశారు మండలంలో గల సింగర్భ పంచాయతీ పూల గొంది గ్రామంలో ఆయన పర్యటించి లబ్ధిదారులతో మాట్లాడుతూ పీఎం జన్మన్ గృహ నిర్మాణ స్కీమును సద్వినియోగం చేసుకోవాలని త్వరగా గృహ నిర్మాణ పనులను పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు విలేకరులతో మాట్లాడుతూ అల్లూరు జిల్లాలో 34,265 గృహాలు జూరయ్యాయని 25795 గృహాలు మాత్రమే నిర్మాణాలు చేపడుతున్నారని 8470 గృహాలు నిర్మాణాలు పనులు ఇంకా మొదలుపెట్టలేదని , మిగిలిన వాటిని త్వరగా తిను నిర్మాణ పనులు మొదలు పెట్టాలని లబ్ధిదారులు తెలిపారు మార్చి 2026 నాటికి ఈ స్కీం గడువు ముగిసిపోతుంది అన్నారు లబ్ధిదారులు గుర్తించి నిర్మాణ పనులను వేగవంతం చేసుకోవాలన్నారు, కార్యక్రమంలో ఆయన వెంట ఏఈ దూరు ఈశ్వరరావు వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

రింతాడ పంచాయతీ గ్రామసభ



విశాలాంధ్ర-జికే వీధి: రింతాడ పంచాయతీ గ్రామ సభ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి,సెక్రెటరీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామసభ సమావేశంలో భాగంగా 16 నుండి 20వ తేదీ వరకు పి ఫోర్ గ్రామసభల్లో భాగంగా రింతడ సచివాలయంలో జరిగే పి4 గ్రామ సభకి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి ఫోర్ ముఖ్య ఉద్దేశం పేదరికాన్ని జీరో చేయడానికి ఉపయోగపడే పథకం అన్నారు. గతంలో ధనికులు కొంతమందిని దత్తత తీసుకొని ఆర్థికంగా సామాజికంగా సలహాలు అందించడం జరిగేదని, ధనికులను పేదలని ఒకే స్థాయిలో తీసుకొచ్చే పథకమే పి ఫోర్ పథకం అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి,, వైస్ సర్పంచు మడపల సోమేశ్ కుమార్,సెక్రెటరీ అరుణ్ కుమార్, బొబ్బిలి వెంకట్రావు, వీఆర్వో, సచివాలయం సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని నిర్వాసితులకు ఎకరం భూమి ఇవ్వాలి

సీపీఐ డివిజన్ మహాసభ తీర్మానం



విశాలాంధ్ర -కూనవరం: పోలవరం ప్రాజెక్టు వలన సర్వం కోల్పోతున్న నిర్వాసితులకు పునరావాసం కల్పించి నచోట పనులు లేక ఇళ్లకు తాళాలు వేసుకొని మళ్ళీ సొంత ఊర్లకు వెళ్ళిపోతున్నారని, ప్రభుత్వం ఇల్లు నిర్మించి చేతులు దులుపుకుంటే సరిపోదని అలాంటి భూమిలేని గిరిజన గిరిజనేతర నిర్వాసితులు బతికేందుకు ఒక్కోకుటుంబానికి ఎకరం భూమి ఇవ్వాలని సిపిఐ డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది.4 మండలాల చింతూరు సిపిఐ డివిజన్ మహాసభ బుధవారం టేకులబోరు గ్రామంలో వాసం రాము అధ్యక్షతన జరిగింది. ఈ సభలో జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడంలో, సంపద సృష్టించడంలో శాశ్వతంగా నిలిచిపోతుందని, అలాంటి శాశ్వత కట్టడం కోసం శాశ్వతంగా తమ ఉనికిని కోల్పోతున్న నిర్వాసితులకు తమ కాళ్లపై తాము నిలబడి ఆత్మగౌరవంతో బతికేందుకు ఒక ఎకరం భూమి ఇవ్వడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు సంకోచిస్తున్నాయని ప్రశ్నించారు.18 సంవత్సరాల నిండిన యువతీ యువకులకు కట్ ఆఫ్ డేట్ తో సంబంధం లేకుండా ఆర్ అండ్ ఆర్ మరియు పునరావాసం కల్పించాలని, చినార్కూరు గ్రామపంచాయతీ పరిధిలో శ్రీరాంపురం వెంకన్నగూడెం కొండరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో కొత్తూరు గ్రామాలను నిర్వాసిత జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. మరోసారి చింతూరు డివిజన్ నూతన కార్యదర్శిగా కామ్రేడ్ గుజ్జ మోహన్ రావు, సహాయ కార్యదర్శిగా కామ్రేడ్ వాసం రాము, ఎస్.కె రంజాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల కన్వీనర్ లంబు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జుత్తుక సూర్యచంద్రరావు, సూరం వెంకటేశ్వర్లు, మహిళా సంఘం నాయకురాలు గుంటుక కుసుమరాణి, గుంటుక రంజిత్ కుమార్,ఎటపాక మండల కన్వీనర్ వెలిశాల నాగరాజు, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు, వరదా బ్రహ్మం, వి.ఆర్ పురం మండల కన్వీనర్ కర్నాటి ఏసు, కామేశ్వరరావు శ్రీను చింతూరు మండల కన్వీనర్ తుర్రం మురళి, రంపచోడవరం డివిజన్ కార్యదర్శి జుత్తుక కుమార్ మహిళ నాయకురాలు దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

పీఎం జన్మన్ గృహాలకు రూ. 45 కోట్లు విడుదల

హౌసింగ్ విభాగ పీడీ బాబునాయక్ వెల్లడి

విశాలాంధ్ర -జి.మాడుగుల: పీఎం జన్మన్ గృహా నిర్మాణాలకు జిల్లాలో రూ. 45 కోట్ల నిధులు మంజూరైనట్టు ఆ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబు నాయక్ వెల్లడించారు. బుధవారం ఆయన మండలంలోని సందర్శించారు. సింగర్భ పంచాయతీ పూలగొంది పీవీటీజీ గ్రామాన్ని సందర్శించి అక్కడి నిర్మిస్తున్న పీఎం గృహాలను పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. జిల్లాలో 34,265 గృహాల మంజురు అయిందని ఇందులో 25,795 గృహాలకు గ్రౌండింగ్ చేయడం జరిగిందని వివరించారు. అలాగే ఈ పథకం తీరుతెన్నులు వచ్చే ఏడాది మార్చి గడువులోగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. ఆయన పాటు ఏఈ డి. ఈశ్వరరావు, సిబ్బంది సత్యనారాయణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ



విశాలాంధ్ర -జీ.కే వీధి: గిరిజన పేద విద్యార్థుల మనసు దోచుకున్న గూడెం కొత్త వీధి డిప్యూటీ తాసిల్దార్ దుమంతి సత్యనారాయణ మండలంలోని దేరాల గ్రామ విద్యార్థులకు నోట్ బుక్స్,ప్యాడ్స్, పెన్నులు, కామ్ సెస్ బాక్స్,పెన్సిల్ లు పంపిణీ చేసాను. ఈ సందర్భంగా పిల్లలకు రోజూ పాఠశాలకు పంపించాలని, పేదరికాన్ని జయించుటకు విద్యే ఆయుధం అని తల్లీదండ్రులకు తెలియజేసాను.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మొట్టడం రామారావు, లకే రామచంద్రుడు,ఈశ్వరమ్మ, దేవేంద్ర, చిన్నబాయ్,రాంబాబు దొండ కాళేశ్వర రావు హెచ్ఎం,తసకండ్ల వెంకటేశ్వర్లు వీఆర్వో,మాదాల విజయ్ లు పాల్గొన్నారు.

సేంద్రీయం మన్య ప్రాంతం సొంతం

సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ మూసివేత ఉత్తర్వులు ఉపసంహరించుకోవడం హర్షణీయం : ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు

విశాలాంధ్ర-చింతపల్లి: సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ మూసివేత నిర్ణయాన్ని ఉన్నతాధికారులు ఉపసంహరించుకోవడం హర్షణీయమని వైకాపా జిల్లా అధ్యక్షుడు పాడేరు శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజు అన్నారు. 2025- 26 విద్యా సంవత్సరంలో సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలను నిలుపుదల చేస్తూ వారం రోజుల క్రితం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు జారీచేసిన ఉత్తర్వులతో వైకాపా రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి చెట్టి వినయ్, ఆ పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాలతో కలసి సోమవారం నిరసన వ్యక్తం చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాన్ని ఎడిఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామితో సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల ప్రవేశాలను రద్దు చేయడంలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తొందరపాటుకు పాల్పడిందని ఆవేదన వ్యక్తపరచారు. ప్రభుత్వానికి తెలియకుండా విశ్వవిద్యాలయ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుపడుతూ పరిశోధన స్థానం ప్రధాన గేటు వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించడం విధితమే. ఒకవైపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీమంత్రి పసుపులేటి బాలరాజు రాష్ట్ర మంత్రులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో చర్చించడం, మరోవైపు పాడేరు శాసనసభ్యుడు మత్యరాస విశ్వేశ్వర రాజు లు ఆందోళన కార్యక్రమం నిర్వహించడం వంటి సంఘటనలు రాష్ట్ర మంత్రులు,

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులతో పాటు జిల్లా కలెక్టర్, తద్వారా ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా కథనాలు వెలువడడంతో స్పందించిన ఉన్నతాధికారులు కళాశాలను యధావిధిగా కొనసాగిస్తూ యధావిధిగా వెబ్ కౌన్సిలింగ్ ద్వారా ప్రవేశాలను కొనసాగిస్తున్నట్లు, మూసివేత ఉత్తర్వులు ఉపసంహరించుకుంటూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఈ ఏడాది యదావిధిగానే సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాల కొనసాగింపుతో పాటు విద్యాభ్యాసానికి ఈ ప్రాంత విద్యార్థులకు అవకాశం కుదిరింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలరాజు, ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు లు విశాలాంధ్ర ప్రతినిధితో చరవాణిలో మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయం మన్య ప్రాంతానికి మణిహారం అన్నారు. రాష్ట్రంలోనే ఏకైక సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. దానిని విద్యార్థులు చేరడం లేదంటూ మూసివేతకు ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు. అటువంటి కళాశాల మూసివేత ఉత్తర్వులను రద్దు చేసి కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావడం హర్షనీయమన్నారు. కళాశాల కొనసాగింపుకు ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు రావడంలో మాజీ మంత్రి బాలరాజు కృషి, శాసనసభ్యుడు విశ్వేశ్వర రాజు ఆందోళన, అఖిలపక్ష పార్టీల నాయకులు గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు సమస్యను వెలుగులోకి తెచ్చిన పాత్రికేయ వ్యవస్థను ఈ సందర్భంగా ఈ ప్రాంతీయులు ప్రశంసించారు.

విశాలాంధ్ర
పేజీ : 2
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
గురువారం 17, జూలై 2025

డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు

కిరాణా దుకాణాల్లో చెత్తచెదారాలు ఉంటే జరిమాణం తప్పదు

జిల్లా పంచాయతీ అధికారి కెపి. చంద్రశేఖర్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని జిల్లా పంచాయతీ అధికారి కెపి. చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని బుధవారం ఆయన పర్యటించి గ్రామంలో సానిటేషన్ వివిధ సమస్యలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డ్రైనేజీ లు లేక వరద నీరు గ్రామానికి చచ్చుకొస్తుందని, ఎక్కడపడితే అక్కడ తాగునీరు అందించు కుళాయిల్లో గొట్టాల ద్వారా వచ్చే నీరు లీకేజీలు ఉన్నాయని వివిధ సమస్యలను జిల్లా పంచాయతీ అధికారికి గ్రామస్తులు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల వచ్చే వరద నీరును అరికట్టేందుకు డ్రైనేజీలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి ఒక్కరు నివాసగృహాల చుట్టూ, పరిసరాల చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడైతే వాటర్ లీకేజ్ సమస్య ఉందో తక్షణమే గొట్టాలను అమర్చి లీకేజీలు అవ్వకుండా చూసుకోవాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. ప్రధాన సెంటర్లో ఉన్న కిరాణా దుకాణాల వద్ద అధికంగా ప్లాస్టిక్ బాటిల్లు, చెత్త చెదారాలు ఉంటే జరిమానం తప్పదని చెప్పారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీవి 'చీపు' రాజకీయాలు



విశాలాంధ్ర-రంపచోదవరం: రంపచోదవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీషా దేవి, ఆమె భర్త మఠం భాస్కర్‌ల పై నిరాదారమైనా ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వైసీపీ సొంత ఛానల్ సాక్షి ని అడ్డుపెట్టుకొని అసత్య ఆరోపణలు చేసినంత మాత్రాన ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదని సాక్షి మీడియాని ప్రజలు ఎవరూ చూసే పరిస్థితి లేదని చూసిశ్రీవ నమ్మరని తెలుగు దేశం పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. ఈ రోజు పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు అడబాల బాపిరాజు మాట్లాడుతూ తమ ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఇలాంటి చర్యలు వల్ల అనవసరంగా కాలయాపన అవుతుందని ఎవరికీ ఉపయోగం లేదని ప్రజల కు మేలు చేసే పనుల పై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో అనంత మోహన్, సలాది బాపిరాజు, సూర్యనారాయణ రాజు, సత్య, వెంకన్న దొర , రాఘవేంద్ర రావు, రమణ పాల్గొన్నారు.

రామవరంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని రామవరం గ్రామ పంచాయతీలో సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని బుదవారం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ్‌చంద్ర ఆదేశాలు, సూచనలతో ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గూర్చి, ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించామని మండల టీడీపీ అధ్యక్షులు వెంట సత్యంనాయుడు, కొల్లి సురేష్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురుటీడీపీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

అరకు సీఐ హిమగిరి



విశాలాంధ్ర-దుంబ్రిగుడ: విద్యార్థులు సన్మార్గంలో నడవాలని అరకు సీఐ హిమగిరి అన్నారు. మండలంలోని కించుమండ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పారు. గంజాయి వంటి వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకుండా విద్యపై దృష్టి పెట్టి విద్యాతోనే బంగారు భవిష్యత్తుగా మార్చుకోవాలని చెప్పారు. గంజాయి తో పాటు అనేక రకాల మాదకద్రవ్యాలకు బానిస అవుతే సమాజంలో చెడుతో పాటు కుటుంబానికి దూరమై ఏకాకిగా మిగిలి నిత్యం రానురాను ఆరోగ్యం క్షీణించుకుపోయి అనారోగ్యానికి గురైమృతి చెందే అవకాశం కూడా ఉంటుందని చెప్పారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు వినియోగించటం కూడా చట్టారీత్యా నేరమని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై అప్పుల నాయుడు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని సాగర పంచాయతీ అడప వలస జీపీఎస్ పాఠశాల విద్యార్థులకు బుధవారం ప్రేమ బంధు స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల వైస్ చైర్మన్ తులసి చేతులు మీదుగా ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచితంగా ప్రేమ బంధు సేవ స్వచ్ఛంద సంస్థ అందించిన ప్లేట్లను విద్యార్థులు భద్రపరచుకొని సక్రమంగా వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. ఉచితంగా విద్యార్థులకు ప్రేమ బంధు సేవా సంస్థ ప్లేట్లు అందించడంతో ఆ సంస్థకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, రమేష్, రాధాకృష్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి వంచన...

మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



విశాలాంధ్ర-బలిజిపేట: ఈనెల 21వ తేదీ నుండి ఇంటింటి కీ వంచన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు ఇందులో భాగంగా 16వ తేదీన బాబు షూరిటీ మోసము గ్యారెంటీ విస్తృత సమావేశము వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు పార్వతీపురం నియోజకవర్గం బలిజిపేట కేంద్రంలో బాబు షూరిటీ మోసము గ్యారెంటీ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెచ్చి బుధవారం సాయంత్రం బలిజిపేట కళింగ వైశ్య భవనములో సమావేశము ఏర్పాటు చేశారు ఇంటింటా ప్రచార కార్యక్రమం 16వ తేదీ నుండి 4వ తేదీ వరకు జరుగుతుందన్నారు చంద్రబాబు ప్రభుత్వము ప్రజలకు చేసిన మోసాన్ని ఇంటింటికి వెళ్లి వివరిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేయాలని కోరారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరకు పార్లమెంట్ సభ్యులు గుమ్మా తనూజ రాణి హాజరయ్యారు మరియు రాష్ట్ర కాపు సంఘం చైర్మన్ మామిడి శ్రీకాంత్ బలిజిపేట ఎంపీపీ గుడివాడ నాగమణి జడ్పిటిసి సభ్యులు అలజంగి రవికుమార్ మాజీ జడ్పిటిసి సభ్యులు పాలూరు నారాయణరావు వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం సీనియర్ నాయకులు తప్పిటి ప్రసాద్ మరియు సత్యవరపు వాసుదేవరావు గ్రామ సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వేరే ప్రదేశంలో అమర్చాలి

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలంలోని గుంట గన్నెల పంచాయతీ డో మంగి గ్రామం అంగన్వాడి కేంద్రంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వేరే ప్రదేశంలో అమర్చాలని అంగన్వాడి టీచర్ తో పాటు గ్రామస్తులు అంటున్నారు. అంగన్వాడి కేంద్రంలో దగ్గర విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఆనుకొని ఉండడం వల్ల నిత్యం అటు ఇటు చిన్నారులు రాకపోకలు సాగిస్తుంటారని, ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కిచెన్ గార్డెన్ ఉండటం వల్ల కూరగాయలు సేకరించేటప్పుడు ఏ సమయంలో ఏం జరుగుద్దో అని భయాందోళనకు గురవుతున్నారు. విషయంపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి అంగన్వాడి కేంద్రంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వేరే ప్రదేశంలో అమర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పెదబొండపల్లి పిఎసిఎస్ అధ్యక్షునిగా గొరజాన చంద్రమౌళి

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలంలోని పెదబొండపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగొరజాన చంద్రమౌళి నియమించబడ్డారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సిఫార్సులుమేరకు చంద్రమౌళి సహకార సంఘం అధ్యక్షునిగాను, చుక్క శ్రీరాములు బేత కూర్మారావులు డైరెక్టర్లుగా నియమించబడ్డారు.తనకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షునిగా బాధ్యతలను అప్పగించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకు చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత సహకార సంఘం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు. ఎమ్మెల్యేతోపాటు మండలంలోని నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, సహకార సంఘం పరిధిలోని పలు గ్రామాల రైతులకు కృతజ్ఞతలు తెలిపారు.

నైపుణ్యత రంగంలో ఉపాధి అవకాశాలు భేష్

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్/బెలగాం: నేటి యువత చదువుతో పాటు, నైపుణ్యత రంగంపై కూడా దృష్టి సారించాలని, నేటి అధునాతన యుగంలో నైపుణ్యత రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని వాటన్నింటినీ అందిపుచ్చుకోవాలని మండలంలోని పెద బొండపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ సూచించారు. బుధవారం పాఠశాల స్థాయిలో జరిగిన ప్రపంచ యువత నైపుణ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వృత్తి విద్య బోధకులు గంజి ప్రేమ్ కుమార్ చేపట్టిన పలు ప్రదర్శనలు తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ చదువుతో పాటు వృత్తి విద్య నైపుణ్యత లో ప్రతిభ చూపాలని సూచించారు. ఇష్టమైన రంగాల్లో ఆసక్తిగా ప్రతిభ చూపి ఉన్నత శిఖరాలు అందుకోవాలని కృషి నిర్దేశం చేశారు. ప్రస్తుత యుగం కంప్యూటర్ పై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, అటువంటి కంప్యూటర్ పరిజ్ఞానం పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. ప్రతి వరిజ్ఞా నం, పరికరాలు సైన్స్ ఆధారంగానే పనిచేస్తున్నాయని గుర్తు చేశారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అమరాపు సూర్యనారాయణ, శశిధర్ కుమార్ పాల్గొన్నారు.

1440 రోజులుగా కొనసాగుతున్న అమ్మా...

అన్నప్రసాద వితరణ



విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రి ఆవరణలో జిల్లెల్లమూడి అమ్మా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మ అన్నప్రసాద వితరణ కార్యక్రమం అందరి సహాయ సహకారాలతో, ఆదరాభిమానాలతో 1440రోజులు దిగ్విజయముగా పూర్తిచేసుకున్నట్లు అమ్మా సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు గంటేడ సోమేశ్వరరావు చిన్నమునాయుడులు తెలిపారు. బుధవారంనాడు పలువురు అతిథులు పాల్గొని కార్యక్రమాన్ని చూసారని తెలిపారు. ప్రతిరోజు నిరాటకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. సభ్యులందరూ కలిసిమెలిసి కార్యక్రమాన్ని దగ్గరుండి కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

గోవాగవర్నర్ గా నియమితులైన అశోక్

గజపతిరాజును అభినందించిన మంచిపల్లి



విశాలాంధ్ర-పార్వతీపురం: గోవా గవర్నర్ గా నియమితులైన మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజును బుదవారం ఆయన బంగ్లావద్ద రెడ్ క్రాస్ అధ్యక్షులు, హిందీ కళాశాల కరస్పాండెంటు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయనగరంలోని అశోక్ బంగళాలో అశోక్ గజపతిరాజును కలిసి పూలబొకేను అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

మధ్యవర్తిత్వ రాజీ మార్గమే రాజమార్గం

విశాలాంధ్ర-బెలగాం : కోర్టుల్లో పెండింగ్లో ఉన్న కేసులకు మధ్యవర్తిత్వం ద్వారా రాజీ చేసుకోవడమే రాజ మార్గమని సీనియర్ న్యాయవాది, లోక్ అదాలత్ సభ్యులు టి. జోగారావు అన్నారు. బుధవారం రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, కక్షిదారులు, ప్రజలకు అవగాహన కొరకు మధ్యవర్తిత్వం- దేశం కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది చట్టంలో ఒక భాగమని అన్నారు. రాజీ చట్టం 1996 ప్రకారం దేశంలో వివాదాలను పరిష్కరించడానికి ఈ చట్టం ఎంతగానో ఊయోగపడుతుందని తెలిపారు. ఇది మధ్యవర్తిత్వం, రాజీ ద్వారా వివాదాల పరిష్కారాన్ని సులభతరం చేయడానికి ఒక చట్టబద్ధమైన రూపురేఖలను అందిస్తుందన్నారు. వివాదాలను పరిష్కరించడానికి మధ్యవర్తిత్వ ప్రక్రియను ఏర్పాటు చేస్తుందన్నారు. కక్షిదారుల మధ్య నెలకొన్న వివాదాలను సామరస్యంగా పరిష్కరించడానికి ఒక ప్రత్యామ్నాయ మార్గమని వివరించారు. ఈ చట్టాన్ని 2015, 2019లలో సవరణలు జరిగాయని, తద్వారా మధ్యవర్తిత్వ ప్రక్రియను మరింత సమర్థవంతంగా, చేయడానికి దోహద పడుతోందన్నారు. న్యాయ స్థానాల కంటే మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను వేగంగా పరిష్కరించవచ్చునని సూచించారు. న్యాయస్థానాలకు వెళ్లకుండానే, శాంతియుతంగా, సమర్థవంతమైనమార్గంలో సమస్యలను పరిష్కరించడానికి సహాయపడుతుందని అన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలను పరిష్కరించడానికి అయ్యే ఖర్చు న్యాయస్థానాలలో అయ్యే ఖర్చు కన్నా తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధ్యవర్తిత్వానికి సంబంధించి కరపత్రాలు, బ్యానర్లను ఏర్పాటు చేశారు. ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు మధ్యవర్తిత్వంపై ప్రజలకు అవగాహన కలిగించారు. ప్రజలకు మధ్యవర్తిత్వానికి సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, కలెక్టరేట్, రైల్వే స్టేషన్, మున్సిపల్ ఆఫీస్, పాత బస్టాండ్ ప్రాంతాలలో ఫ్లెక్సీలు, బ్యానర్లను ప్రదర్శిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల న్యాయ సేవా కమిటి న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు జి. వెంకటరావు, న్యాయవాదులు, లీగల్ సర్వీసెస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సత్ఫలితాలు సాధ్యం

కృషి ఫలించింది... కళాశాలకు పునరుజ్జీవం లభించింది

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి బాలరాజు



విశాలాంధ్ర-చింతపల్లి: సమష్టి కృషితో సత్ఫలితాలు సాధ్యమని సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విషయంలో నిరూపిత మైందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ సమిష్టిగా కృషి చేస్తే సాధించలేనిదంటూ ఏది ఉండదన్నారు. ప్రజలకు ఉపయోగపడుతుందనుకునే ఏ విషయంలోనైనా తాను ముందుంటానన్నారు. సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మూసివేత విషయాన్ని పాత్రికేయులు పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన వెంటనే సంబంధిత మంత్రులు, ఉన్నతాధికారులకు ఆ సమస్య పరిష్కారానికై ఎక్స్ ద్వారా సమాచారం పంపడమే గాక వారితో సుదీర్ఘంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో ఆ కళాశాల ఉండడం వలన కలిగే ప్రయోజనాలపై వివరించడం జరిగిందన్నారు. ఈ విషయంలో అఖిలపక్ష పార్టీలు సైతం కలిసి రావడం సంతోష కరమన్నారు. తరలి పోతున్నాయన్న, మూసి వేస్తున్నారన్న సంస్థలను నిలబెట్టుకునేందుకు సమిష్టిగా కృషి చేస్తే సత్ఫలితాలు ఉంటాయని కళాశాల సమస్య పరిష్కారం ద్వారా నిరూపితమైందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో చూపరులను ఆకర్షించే ఎన్నో చారిత్రాత్మక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలు ఉండేవన్నారు. ఐటీడీఏ మొదలు డైరీ ఫారం సహా చింతపల్లి శాసనసభ నియోజకవర్గం తరలిపోవడానికి సమన్వయ లోపమే కారణమని తాను భావిస్తున్నానన్నారు. సేంద్రీయ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల మూసి వేస్తున్నారన్న సమాచారాన్ని వెలుగులోకి తీసుకువచ్చి ప్రతి ఒక్కరిలో చైతన్యం నింపిన పాత్రికేయులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈ ప్రాంత అభివృద్ధికి పాత్రికేయులు మరింత కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు.

ఆశ్రమ స్కూల్లో ఏఎన్ఎం పోస్టులు భర్తీచేయాలి

ఆదివాసీ జేఏసీ నాయకులు వినతి

విశాలాంధ్ర-దేవీపట్నం: రంపచోదవరం ఐటిడిఏ నందు జీవో ఎంఎస్ నెంబర్ 3 మరియు ఏజెన్సీ చట్టాలు పై వర్క్ షాప్ జరిగింది. మరియు ఆదివాసీ సంఘాల నాయకులు నుండి అభిప్రాయాలు కూడా సేకరించడం జరిగిందన్నారు.అనంతరం ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కమిటీ నాయకులు ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు ఎస్.భార్గవి కి ఆశ్రమ పాఠశాలలో తక్షణమే ఏ.ఎన్.ఎం పోస్టులు భర్తీ చేయాలని వినతి పత్రం ఇచ్చామని తెల్లం శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మొడియం శ్రీనివాసు రావు,కొవ్వాసు శ్రీనివాసరావు,కంగల శ్రీనివాస్,మడివి నెహ్రూ,కారం రామన్న దొర,మడకం వరప్రసాద్ దొర,చవలం శుభ కృష్ణ దొర,యలగాడ నాగేశ్వరరావు,అడ్వకేట్స్ ఆత్రం నవీన్ కుమార్,మడివి రవితేజ మొదలైన వారు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోండి

టిడిపి అధ్యక్షుడు పెద్దిరాజు

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : మాజీ వైసిపి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి కొన్ని ఛానెల్స్ లో ఎమ్మెల్యే శిరీదేవి భాస్కర్ లపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ, రాజవొమ్మంగి మండల టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు,గత ప్రభుత్వంలో అభివృద్ధి సూన్యమని,మీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయం,రైతు బరోసా కేంద్రాలు చాలా చోట్ల పూర్తి కాలేదని దీనిని బట్టే మీ అభివృద్ధి ఎంత బాగుందో తెలుస్తుందని అన్నారు,మీరు అధికారంలో ఉన్నప్పుడు ఆబివృద్ధి మరిచి, మాప్రభుత్వం చేసే అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని తెలిపారు,కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే శిరిశదేవి వెంటనే,పలు గ్రామాల రోడ్లు ప్రారంభించారని, సొంత నిధులతో హాస్పటల్ కు ఇన్వెర్టర్ అందించారని,తమ వాహనాన్ని అంబులెన్స్ గా మార్చారని తెలిపారు, ప్రభుత్వం ఏర్పడ్డాక ఎటువంటి పక్షపాతం లేకుండా సూపర్ సిక్స్ పథకాలు అర్హులందరి అందజేస్తున్నామని,ఇప్పటికైనా అసత్య ఆరోపణలు మానుకోక పోతే తగిన శాస్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని పెద్దిరాజు హెచ్చరించారు ,మార్కెట్ కమిటీ చైర్మన్ లోత లక్ష్మణరావు మాట్లాడుతూ గత ప్రభుత్యం రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలను కూటమి ప్రభుత్యం చెల్లించిందని, రైతులకు సకాలంలో విత్తనాలను,ఎరువులను అందిస్తుం దని తెలిపారు, ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ముప్పన కేశవ్,గణజాల తాతారావు,జెట్టి మధు,పెదిరెడ్ల సత్తిబాబు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ గెస్ట్ లెక్చరర్ పోస్టు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-చింతూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల చింతూరు నందు ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ పోస్టుకు అతిథి అధ్యాపకుల ప్రాతిపదికన భర్తీ చేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు.సంబంధిత సబ్జెక్ట్ నందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 50% శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలని, భోదనా అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత ఉంటుందని, అదేవిధంగా పదవి విరమణ పొందిన ప్రిన్సిపల్స్,జూనియర్ లెక్చరర్స్, స్కూల్ అసిస్టెంట్స్,ప్రొఫెసర్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపాల్ కే.రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.పూర్తి వివరాలకు కొరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ని సంప్రదించాలని తెలిపారు.

సచివాలయ భవనం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండల పరిధిలో వెలగవలస పంచాయతీ కొత్తగా ఏర్పడినప్పటికీ అందులో సేవలు అందుకునేందుకు గిరిజనులకు మాత్రం అందని ద్రాక్షల మారిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి నూతన సచివలే భవనాన్ని నిర్మించి అక్కడ సేవలు కొనసాగించాలని సిపిఎం పార్టీ నాయకులు పి .రాము డిమాండ్ చేశారు. బుధవారం అయినా వెలగవలస పంచాయతీ పరిధిలో పర్యటించి స్థానిక పరిస్థితులను గుర్తించారు. పేరుకే వెలగవలస పంచాయతీ అనే చెప్పడం తప్ప ఒక్క సేవ కూడా గిరిజనులకు అందడం లేదని ఈ చిన్న పనులు చేయాలన్నా ములగ సచివాలయానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని దీంతో గిరిజనులు రాకపోకలతో ఇబ్బందులు గురవుతున్నారని అలాగే సచివాలయ సిబ్బంది కూడా ములగ లోనే విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. పంచాయతీ సర్పంచ్ దానిమ్మ తో కలిసి పరిస్థితిలో అధికారులు దృష్టికి తీసుకువెళ్తామని హెచ్చరించారు.

నేడు ఏరియా ఆసుపత్రిలో సిఏఆర్ఎం మిషన్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-సీతంపేట: మండలం స్థానిక ఏరియా ఆసుపత్రిలో అనగా 17.07.2025 తేదీ నా ఉదయం 11 గంటలకు ప్రాంతీయ ఆసుపత్రి నందు సి ఏ ఆర్ఎమ్ మెషిన్ (ఆర్థో) డెక్కన్ ఫైన్ కెమికల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ మరియు యశ్వంతకుమార్ రెడ్డి ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ సీతంపేట వారి చే ప్రారంభోత్సవం జరపబడును అని ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ బి శ్రీనివాస్ తెలిపారు.

10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : ముందస్తు సమాచారం మేరకు రాజవొమ్మంగి పోలీసుస్టేషన్ ఎస్సై,వారి సిబ్బంది సహాయంతో తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామ శివారు రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో సారా బట్టీపై దాడి చేసి సారా తయారు చేస్తున్న ఒక అసామిని అదుపులోనికి తీసుకొని అతని వద్దనుండి10 లీటర్ల సారాను సీజ్ చేసి,50 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చెసామని ఎస్సై నరసింహ మూర్తి తెలిపారు,సింగంపల్లి గ్రామనికి చెందిన ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం అడ్డతీగల జె ఎఫ్ సి ఎం కోర్ట్ లో హాజరు పరిచామని తెలిపారు,ఎవరైనా సారా తయారీ, రవాణా, అమ్మటం గాని చేసిన యెడల వారిపైన కఠిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు.

జీ.కే వీధి టీడీపీ మండల అధ్యక్షుడిగా పొత్తూరు

కొండలరావు నియామకం

విశాలాంధ్ర-జీ.కే వీధి : మండలంలోని తెదేపా మండల అధ్యక్షులుగా పోత్తూరు కొండలరావు, కార్యదర్శిగా పసుపులేటి నాగమణి, ఉపాధ్యక్షుడిగా పాడి శ్రీనివాసరావును నియమించారు. పాడేరు ఇన్చార్జి గడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం వల్ల కొండలరావు గూడెం కొత్త వీధి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా నియమిస్తున్నట్టు పాడేరు ఇన్చార్జి గడ్డి ఈశ్వరి తెలిపారు. మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు వివిధ పదవుల్లో ఉన్న ముఖ్య నాయకులు పాల్గొని మాజీ మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు తరలివచ్చారు. కొండలరావు నియామకంపై పలువురు తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మండల అధ్యక్షులుగా నియమితులైన కొండలరావుకు సంకాడ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు పలువురు తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మొక్కల రమేష్, కుర్ర బలరాం, ఎం వి వి ప్రసాద్, గోవింద మాస్టర్, సాగిన బాలరాజు,సిరిబల బుజ్జిబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, పంద్ర నూకరాజు, ముర్ల సంతోష్, వాడెల పాండురాజు, శెట్టి రామారావు, గుమ్మడి రాజుబాబు, ఆడప సత్తిబాబు, కంకిపాటి గిరిబాబు, పోతురాజు గోవిందరావు,ఎం శరభన్నా దొర, భూపతి, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు,, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు వరం

వ్యవసాయ శాఖ సహా సంచాలకులు తిరుమల రావు



విశాలాంధ్ర-చింతపల్లి: పొలం పిలుస్తుంది కార్యక్రమం రైతులకు వరమని వ్యవసాయ శాఖ సహా సంచాలకులు టీ వీ తిరుమలరావు అన్నారు. చౌడుపల్లి పంచాయతీ గాడిదలమెట్ట గ్రామంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ విధానాలపై రైతులకు పలు సూచనలు చేశారు. వరి (పేడీ) నర్సరీ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, పొలం గట్ల పై కంది విత్తనాలు వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. అదే క్రమంలో వేరుశనగ పంటలో జిప్సం ఎకరానికి 200 కేజీలు వేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వీ హెచ్ ఏ రాజు, రైతులు పాల్గొన్నారు.

మొబైల్ టవర్ల నిర్మాణానికి జాయింట్ సర్వే

కలెక్టర్ దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: మొబైల్ టవర్ల నిర్మాణానికి రెవెనూ, ఫారెస్టు, నెట్వర్క్ అధికారులు జాయింట్ సర్వే చేసి భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. సెల్ టవర్లు నిర్మాణాలు ఎట్టి పరిస్థితిలోను పూర్తి చేయాలని అన్నారు. సెల్ టవర్ల నిర్మాణాలకు ప్రభుత్వం నుండి ఒత్తిడి ఉందన్నారు. బుధవారం కలెక్టరేట్ నుండి అటవీ శాఖ రెవెన్యూ, బి ఎస్ ఎన్ ఎల్, ఎయిర్ టెల్, జియో, గిరిజన సంక్షేమ ,పంచాయతీరాజ్ (పి ఐ యు) విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా స్థాయి కమిటీతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాయింట్ సర్వే నివేధికలు సమర్పించాలని ఆదేశించారు. సెల్ టవర్ల నిర్మాణాలకు గుర్తించిన భూములపై గ్రామ సభలు తీర్మానాలు చేసి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. నిర్మాణంలో ఉన్న టవర్లను వేగంగా పూర్తి చేసి సమాచార వ్యవస్థను మారుమూల గ్రామాలకు అందించాలని అన్నారు. అటవీ ప్రాంతాలలో జియో 7, బి ఎస్ ఎన్ ఎల్ 5, అటవీ అనుమతులు ఇవ్వాలని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ అరకు డివిజన్పరిధిలో 30 రహదారులకు, 36 రీచ్ లకు అటవీ శాఖకు ఫారం ఎ పంపించడం జరిగిందన్నారు. 13 పనులకు జాయింట్ సర్వే పూర్తి చేసారని చెప్పారు. అటవీ శాఖ ఫారం బి లో అనుమతులిచ్చారని పేర్కొన్నారు. పాడేరు, నర్సీపట్నం డివిజన్ల పరిధిలో అటవీశాఖ అనుమతులకు 15 ప్రతిపాదనలు వచ్చాయని అన్నారు. వాటికి జాయింట్ సర్వే పూర్తి చేసారని అన్నారు. వెంటనే రహదారి నిర్మాణాలు ప్రారంభించాలని చెప్పారు. అనుతులు జారీ చేసిన పనులు జాప్యం చేయకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు చురుగ్గా పని చేసి రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలని చెప్పారు. ఈ సమావేశంలో పాడేరు డి ఎఫ్ ఓ పి. వి. సందీప్ రెడ్డి, అరకు గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె. వేణు గోపాల్, పాడేరు ఎ ఇ దుర్గా ప్రసాద్, జియో, ఎయిర్టెల్, బి ఎస్ ఎన్ ఎల్ పి ఐ యు అధికారులు తదితరులు విసిలో పాల్గొన్నారు.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలే రక్ష : డిఐఓ జగన్మోహన్



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పుట్టిన ప్రతి చిన్నారికి షెడ్యూల్ ప్రకారం వ్యాధినిరోధక టీకాలు వేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. మండలంలోని బుధవారం క్రిష్ణపల్లి లో టీకా కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ వయల్స్ ను పరిశీలించి ఉపయోగించిన తేదీలను నమోదు చేయాలన్నారు. ఎంతమందికి టీకాలు వేశారు,వారి గడువు తేదీలను పరిశీలించారు.పిల్లలకు సకాలంలో నిర్దేశించిన టీకాలను గడువు దాటక ముందే పూర్తి చేయాలని ఆదేశించారు.టీకా వివరాలు యువిన్,ఆర్సిహెచ్ పోర్టల్స్ లో అదే రోజు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ బరువు,ఎత్తు,స్థితి అక్కడ ఉన్న పరికరాల పనితీరు,పోషకాహార లోపంతో గుర్తించిన పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్ఆర్సి లో చేర్చాలని సూచించారు.కేంద్రంలో పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎపిడెమియాలజిస్ట్ డా కౌశిక్, డెమో సన్యాసిరావు,వైద్య సిబ్బంది శిరీష, నిర్మల, అంగన్వాడీ సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చౌక బారు విమర్శలు మానుకోండి

మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి పై టీడీపీ ఫైర్

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పై చౌక బారు ఆరోపణలు చేసుకొని మీ యొక్క స్థాయిని ప్రజల్లో దిగజార్చుకోవద్దని మండల తెలుగుదేశం పార్టీ హెచ్చరించింది బుధవారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జోగి భుజంగరావు అధ్యక్షతన మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా జోగి భుజంగలావు మాట్లాడుతూ కురుపాం నియోజకవర్గంలో ఈ సంవత్సర కాలంలో కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక ఏమి చేయాలో తెలియక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు తప్ప అందులో నిజం లేదన్న మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు ఈ కురుపాం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉంటూ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ఉంటూ గత ప్రభుత్వంలో మీరు ఏ అవినీతి అక్రమాలు చేయకుండా వందల కోట్ల రూపాయలు మీ స్వగ్రామమైన బుట్టాయిగూడెం నుండి తీసుకువచ్చారా? అని వారు ప్రశ్నించారు దానికి విజయవాడ మీ కార్యాలయంలో విజయనగరంలో చినమేరంగి మీరు నివాసం ఉంటున్న కోటలో మీరు చేసిన కలెక్షన్లు ఫలితం అవునా కాదా అని ప్రశ్నించారు గతంలో ఐదు కోట్లు నా దగ్గర ఉంది అని నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తానని సవాలు విసిరిన మీరు మాట తప్పలేదా అని అన్నారు టీటీడీ లెటర్లు మీరు మీ నాయకులు అమ్ముకోవడం నిజం కాదా? బంగారాలని సైట్ సెటిల్మెంట్లు గిరిజన శాఖలో ఉన్న అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు అమ్ముకోవడం అమాయకులైన గిరిజనలు భూములు ఆక్రమించడం వంటివి నిజం కాదా? అని ప్రశ్నించారు ఒకానొక దశలో మీరు రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోవడం నిజం కాదా ఒకసారి ఆలోచించండి అని అన్నారు ఇన్ని అవినీతి పనులు చేసి మా కూటమి ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి తుంకాడ రామకృష్ణ మండల పరిషత్ అధ్యక్షులు బొంగు సురేష్ ఒట్టిగడ్డ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మూడడ్ల సత్యం నాయుడు వైస్ చైర్మన్ ముజేడి ప్రసాద్ దాసరి రామారావు నాయుడు సోములు మాస్టారు మజ్జి చంద్రమౌళి మండల రమాశంకర్ బొంగు పరిశినాయుడు ఎలకల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

లబ్ధిదారులని మోసగించిన వైసీపీ...

టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్

విశాలాంధ్ర-సాలూరు: వైసిపి ప్రభుత్వ హయాంలో 1248 టిడ్కో ఇళ్లను సాలూరు లో నిర్మించారని అందులో మౌళికవసతుల కల్పించడంలో వైసిపి ప్రభుత్వం విఫలం అయిందని టిడ్కో గృహాలను గురువారం సందర్శించిన టిడ్కో చైర్మన్ అజయకుమార్ అన్నారు. లబ్ధిదారులు,బాధితులు తమకు జరిగిన నష్టాన్ని తెలపమని కోరారు.దీనితో చాలామంది తమకు డబ్బులు కట్టినా ఇళ్లు మంజూరు చెయ్యలేదని,50 వేలు కట్టించుకొని డబుల్ బెడ్ రూం ఇస్తామని చెప్పి, ఫ్రీ ఇళ్లను కట్టబెట్టి అధికారులు చేతులు దులుపుకున్నారన్నారని కొంతమంది,గృహాన్ని మంజూరు చేయకుండా డబ్బులు 50వేల రూపాయలు డిడి తీయించుకున్నారని వాటిని తిరిగి ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని తమ గోడును టిడ్కో చైర్మన్ ముందు వెళ్లగక్కారు. 2014 లో తెలుగుదేశం ప్రభుత్వం లో 4 లక్షల 52 వేలు ఇళ్లను లబ్ధిదారులకు కట్టడానికి సన్నాహాలు చేస్తే, 2019లో వైసిపి ప్రభుత్వం 2 లక్షల 61 వేలు ఇళ్లను నిర్మించాలని ఒప్పందం కుదుర్చుకొని 1 లక్షా 90 వేలు ఇళ్ళను రద్దు చేసిందన్నారు.అలాగే వైసిపి ప్రభుత్వం టిడ్కో కాంట్రాక్టర్లకు 2,800 కోట్లు బకాయి పడటంతో మౌళికవసతుల కల్పన కష్టతరం అవుతుందన్నారు.లబ్ధిదారులు కట్టవలిసిన బ్యాంక్ నెలసరి వాయిదాలు కూటమి ప్రభుత్వమే కట్టి మీకు అప్పజెప్పుతుందని అన్నారు.డిసెంబర్ నాటికి 70 వేల ఇండ్లను లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.2026 సంక్రాంతి పండుగను టిడ్కో ఇండ్లలో లబ్ధిదారులు ఘనంగా జరుపుకునేందుకు వీలుగా సంక్రాంతి లోపు అందజేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.టిడ్కో బాధితుల సమస్యను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నానన్నారు.రాష్ట్రంలో 44వేల మంది టిడ్కో బాధితులు ఉన్నారన్నారు.గత ప్రభుత్వం వైఫల్యం వలనే ఇదంతా జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయరాజ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశశ్వని,జనసేన నాయకులు పాలూరి బాబు,శివ, తదితరులు పాల్గొన్నారు.

మంచి, చెడు స్పర్శలు, పోక్సో చట్టాలపై విద్యార్థినిలు అవగాహన కలిగి ఉండాలి

ఎస్ఐ వెంకటేశ్వర రావు

విశాలాంధ్ర-చింతపల్లి: మంచి స్పర్శ, చెడు స్పర్శ, పోక్సో చట్టాలపై విద్యార్థిని లు అవగాహన కలిగి ఉండాలని ఎస్ ఐ వెంకటేశ్వర రావు అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలలో మంచి స్పర్శ (గుడ్ టచ్), చెడు స్పర్శ(బ్యాడ్ టచ్) పోక్సో (పోక్సో)చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులకు మంచి స్పర్శ, చెడు స్పర్శ, పోక్సో చట్టాలపై అవగాహన కలిగించడంతో పాటు విద్యలో ఏ విధంగా రాణించాలి, విద్య వలన కలిగే ఉపయోగాలు, చెడు మార్గాల వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ ఎస్ ఎన్ రాజు, వసతిగృహ అధికారిని నూకరత్నం, ఉపాధ్యాయులు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది విధులకు గౌర్హాజరు సరికాదు

విశాలాంధ్ర-జి.మాడుగుల: సచివాయల సిబ్బంది సక్రమంగా విధులకు హాజరుకావడం లేదని మండల ఫోరం అధ్యక్షుడు ఎల్.రామకృష్ణ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. పలు సచివాలయలకు పెసా కమిటీ ప్రతినిధులు సందర్శించినప్పుడు సిబ్బంది విధులకు గౌర్హజరును గుర్తించి ప్రశ్నించగా బదిలీలో భాగంగా విధులకు హాజరుకావడం లేదని తెలిసిందని అన్నారు. ఇలా బదిలీల పేరు చెప్పి ప్రజలకు ఇబ్బందులు గురి చెయొద్దని అన్నారు. తల్లికి వందనంలో గ్రీవెన్స్ కోసం పలువురు సచివాలయాలకు వచ్చి సేవలు వినియోగించుకుండానే వెనుతిరుగుతున్నారని గుర్తించమన్నారు. సకాలం సచివాయల సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. కాగా విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెసా కమిటీ నాయకులు శ్రీను, వీరరాజు, కొండబాబు, కోటేశ్వరరావు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు సకాలంలో వ్యాధినిరోధక టీకాలు వేయాలి

డిఐఓ జగన్మోహన్

విశాలాంధ్ర-బెలగాం/పార్వతీపురం రూరల్: పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వ్యాధినిరోధక టీకాలు వేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. ఈ మేరకు క్రిష్ణపల్లిలో టీకా కార్యక్రమాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ వయల్స్ ను పరిశీలించి ఉపయోగించిన తేదీలను నమోదు చేయాలన్నారు. ఎంతమందికి టీకాలు వేశారు, వారి గడువు తేదీలను పరిశీలించారు. పిల్లలకు సకాలంలో నిర్దేశించిన టీకాలను గడువు దాటక ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. టీకా వివరాలు యువిన్, ఆర్సిహెచ్ పోర్టల్స్ లో అదే రోజు ఆన్లైన్ నమోదు పూర్తి చేయాలన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ బరువు, ఎత్తు, స్థితి అక్కడున్న పరికరాల ద్వారా గమనించి రికార్డులో నమోదు చేసిన వివరాలతో పరిశీలించారు. పోషకాహార లోపంతో గుర్తించిన పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎన్ఆర్సిలో చేర్చాలని సూచించారు. కేంద్రంలో పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడెమియాలజిస్ట్ డా. కౌశిక్, డెమో సన్యాసిరావు, వైద్య సిబ్బంది శిరీష, నిర్మల, అంగన్వాడీ సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఇంటర్ కళాశాలలో 30 అదనపు సీట్లు మంజూరు

విశాలాంధ్ర-సీతంపేట: స్థానిక ఏపీ ఆర్ బాలికల ఇంటర్ కళాశాలలో మొదటి సంవత్సరం సంబంధించి 30 అదనపు సీట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఎంపీసీ 10 సీట్లు బైపిసి 10 సీట్లు హెచ్ఎసి 10 సీట్లు మొత్తం 30 అదనపు సీట్లు ఇంటర్ విద్యార్థుల సౌకర్యార్థం ప్రభుత్వం మంజూరు చేసిందని గిరిజన సంక్షేమ సూపర్డెంట్ అప్పారావు తెలిపారు. పూర్తి సమాచారం నిమిత్తం బాలికల కళాశాల ప్రిన్సిపల్ సూర్యకుమారి ని సంప్రదించాలని తెలిపారు.

ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి & విజయ భాస్కర్ భార్య భర్తలపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు : టీడీపీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం: ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ భార్యాభర్తల మీద తప్పుడు ఆరోపణలు చేస్తే జాగ్రత్త అంటూ మండలం తెలుగు దేశం పార్టీ మండల కమిటీ సభ్యులు మండిపడ్డారు. బుధవారం రేఖ పల్లి తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ప్రధాన కార్యదర్శి బురక కన్నా రావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ మాట్లాడుతూ అవినీతి గురించి మాట్లాడుతున్న వైసిపి మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి నోరు అదుపులో ఉంచితే మంచిది. మీ వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మీ ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ డ్రైవర్ అయిన సుబ్రహ్మణ్యం అతికిరాతకంగా హత్య చేసి డోర్ డెలివరీ చేసింది మీ అనంతబాబు కాదా. అలాగే మీ వైసిపి ప్రభుత్వం లో పనిచేసిన అధికారులు అనగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఇలాగ చెప్పుకుంటూ పోతే మీ ప్రభుత్వంలో ఎంత మంది అధికారులు అవినీతి చేశారో వారందరూ ఇప్పుడు జైలు ఊచలు లెక్కపెడుతున్నారు. మీకు కనబడటం లేదా? అని ప్రశ్నించారు. మా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసిన మరుసటి రోజునే రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరిగింది. తల్లికి వందనం పతకం ద్వారా ఇచ్చిన మాట ప్రకారం ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ తల్లికి వందనం నగదు జమ చేయడం జరిగింది. మీ వైసిపి ప్రభుత్వం లో అమ్మ ఒడి పేరు చెప్పి ముగ్గురు పిల్లలకి అమ్మ ఒడి ఇస్తాము అని చెప్పి మాట మార్చి ఒక్కరికి ఇవ్వడం జరిగింది ఇది వాస్తవం కాదా. ఇలాగా మీ వైసిపి ప్రభుత్వం లో అనేక రకాల అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసింది మీ వైసిపి పార్టీ కదా. మీరు మళ్ళీ మా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి & విజయ భాస్కర్ భార్య భర్తల పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఖబడ్దార్ జాగ్రత్త అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ సభ్యులు జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, బొర్రా నరసింహారావు, ముత్యాల సిద్దు, బురక సారయ్య, ముత్యాల చంద్రశేఖర్, ఆకోజు రంగాచారి, రేవు సింహాచలం, బోది బోయిన సురేష్ రావు, బొర్రా సూరి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోవార్డు నవిరిలో సుపరిపాలన తొలి అడుగు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం పట్టణంలోని ఆరో వార్డు సవిరి ప్రాంతంలో సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రపాల్గొన్నారు. బుధవారం సాయంత్రం వార్డులోకి వచ్చిన ఎమ్మెల్యేకు వందలాది మంది యువకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర గత ఏడాది కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం ఇంకా చేయాల్సిన కార్యక్రమాల గురించి ప్రజలను అడిగి వివరాలు సేకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏడాది పాలన గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత గొప్పగా సాగిందని పేర్కొన్నారు. తెల్లవారుజామునే ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేసి తమకు తామే సాటిగా ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేసిందని, చంద్రబాబు మాత్రం పదవి చేపట్టిన ఉత్తర క్షణంలో 3వేల పెన్షన్ 4వేలకు5వేలు పెన్షన్ 10వేలకు పెంచారని చెప్పారు. నాయకుల పట్ల ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు చంద్రబాబు ప్రభుత్వం సాధించిన విజయాలకు చిహ్నాలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలియజేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయానికి ఇన్వర్టర్ వితరణ

విశాలాంధ్ర-కూనవరం: కూనవరం తహసిల్దార్ కార్యాలయానికి జె కె సిటీ ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ ఇరవైవేల రూపాయల విలువైన ఇన్వర్టర్ ను తహసిల్దార్ కె. శ్రీనివాసరావు కు గురువారం అందజేశారు.మండలం లో వరదల కారణంగా తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడి విధులకు తీవ్ర ఆటంకం గా ఉండేదని, ఇప్పుడు ఈ ఇన్వర్టర్ వలన ఆ ఇబ్బంది తొలిగి పోతుందని తాసిల్దార్ శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు, జమల్ఖాన్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎం డి జహంగీర్,వి. సల్మాన్ రాజు.నటరాజ్, రసూల్.ఆర్.వో జల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

తూనికకు కార్మికులకు ఆకు సేకరణ డబ్బులు చెల్లించాలి

ఆదివాసీ గిరిజన సంఘం

విశాలాంధ్ర-చింతూరు: 2025 ఏప్రిల్, మే, నెలలో తునికాకు సేకరించిన కార్మికులకు ప్రభుత్వం ఒప్పందం ప్రకారం మూడు రూపాయల 90 పైసలు తక్షణమే చెల్లించాలని, 2021 తునికాకు బోనస్ సేకరించిన కార్మికులకు అందరికీ ఇవ్వాలని, 2012 నుంచి పెండింగ్ లో ఉన్న బోనస్ తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని కోరుతూ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తునికాకు కార్మికులు ఐటిడిఏ వద్ద ఆందోళన నిర్వహించినారు. బుధవారం నాడు ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో చింతూరు ఏజెన్సీ ఆదివాసి ప్రజానీకం తునికాకు సేకరణ డబ్బులు చెల్లించాలని కోరుతూ ఐటీడీఏ వద్ద ఆందోళన చేపట్టడం జరిగినది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నినాదాలు నిరసనను తెలియజేసినారు అనంతరం ప్రధాన సమస్యలతో కూడినటువంటి దరఖాస్తును ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ గారికి సమస్యలు ను వివరించడం జరిగినది దరఖాస్తు స్వీకరించిన స్థానిక పిఓ గారు ఫారెస్ట్ అధికారులు తునికాకు సేకరణ కార్మికులకు డబ్బులు చెల్లించడం ఎందుకు లేట్ అవుతుందని వివరణ అడిగారు తక్షణమే 75 లక్షలు రూపాయలు అందుబాటులో ఉన్నాయని వీటిని గ్రామాల్లోకి కార్మికులకు అందిస్తామని సేకరణకు సంబంధించి మూడు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉందని ప్రభుత్వం వైపు నుండి ఆలస్యం అవడంతో కార్మికులకు అందించడం ఆలస్యం అవుతుందని సమస్యను త్వరలో పరిష్కరిస్తామనీ పి ఓ గారు తెలపడం జరిగినది అనంతరం గిరిజన సంఘం చింతూరు మండల కార్యదర్శి ముట్టుమ్ రాజయ్య అధ్యక్షతన జరిగిన సభను ఉద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మర్లపాటి నాగేశ్వరరావు, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు సీసం సురేష్, కాక అర్జున్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గిరిజనేయాత్రలకు వేసవికాలంలో రెండో పంటగా అనేక ఏళ్లగా ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తూ అండదండగా ఉన్న తునికాకు సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని అన్నారు ఈ ఏడాది తునికాకు సేకరణ టెండర్లు కూడా నిర్వహణ నిర్లక్ష్యం గా వ్యవహరించడంతో సేకరణ కూడా చాలా ఆలస్యం అయిందని అంతేకాకుండా కార్మికులకు చెల్లించవలసినటువంటి సేకరణ డబ్బులు కూడా ప్రభుత్వం ఇవ్వడంలో వైఫల్యం చెందిందన్నారు కార్మికులు పొట్టకూటి కోసం కుటుంబ అవసరాల కోసం ఎండనక వాననక అడవుల వెంబడి క్రూర జంతువుల మధ్య తునికాకును సేకరిస్తే కాంట్రాక్టర్ల నుండి రాయల్టీ పేరుతో ప్రభుత్వానికి ఆదాయం వస్తే కష్టపడిన కార్మికులను గాలికి వదిలేయడం సరైనటువంటి విధానం కాదని అన్నారు, ప్రభుత్వం చిత్తశుద్ధితో తక్షణమే కార్మికుల కష్టమైనా ఆకు సేకరణ డబ్బులను అందించాలని అన్నారు అంతే కాకుండా తునికాకు సేకరణకు బోనస్ ద్వారా కార్మికులకు న్యాయం చేస్తామని ఆనాడు కార్మిక సంఘాలు పోరాట ఫలితంగా తునికాకు బోనస్ ఇచ్చారని 2012 నుండి బోనస్ను ప్రభుత్వం తన ఖజానా నుండి విడుదల చేయకుండా కార్మికుల కష్టాన్ని దోచుకుందని ఆదివాసి సంఘాలు కార్మిక సంఘాలు పోరాట ఫలితంగా 2021 తునికాకు బోనస్ విడుదల చేశామని అందరికీ డబ్బులు వస్తాయని కళ్ళేదారులను గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులు బ్యాంకు ఖాతా పుస్తకాలు ఆధార్ జిరాక్స్ ఇవ్వాలని వివరాల అందించాలని సేకరించి నేటికీ అరకురా గ్రామాలకు మాత్రమే తునికాకు బోనస్ డబ్బులు చెల్లించారని ఈ డబ్బులు ప్రభుత్వం నుంచి విడుదలయితే సహకరించిన కార్మికులకు అందజేయడంలో ఫారెస్ట్ అధికారులు విఫ్లవం చెందారని అన్నారు 2021 బోనస్ను ఫారెస్ట్ అధికారులు తక్షణమే కార్మికులకు అందించాలని లేనిపక్షంలో బోనస్ డబ్బులు తమ ఖాతాల్లో ఉంచడం తగదని చెల్లించే విషయంపై ఫారెస్ట్ ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని 2021 బోనస్ విడుదలయితే లబ్ధిదారులకు చెల్లించడానికి ఎందుకు దీర్ఘకాలంగా ఆలస్యం అవుతుందో కార్మికులకు తెలియజేయాలని సమస్య పరిష్కారానికి కృషి చేయకపోతే ఐటీడీఏ మరియు ఫారెస్ట్ కార్యాలయాలు ఎదుట తునికి కార్మికులతో దీర్ఘకాలిక ఆందోళన చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగినది ఈ సందర్భంగా ఏజెన్సీ ప్రాంతం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి చాలా నిర్లక్ష్యపూరితంగా కనిపిస్తుందని ఏజెన్సీలో ఉన్న కనీసంపద సహజ వనరులు పై కార్పొరేట్ అధినేతలకు అప్పజెప్పడానికి ఈనాడు అనేక కుతంత్రాలు చేస్తున్నారని ఏజెన్సీలో ఉన్న ఆదివాసులను గెంటివేయాలని చూస్తున్నటువంటి ప్రభుత్వం ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియా లో ఆదివాసులకు న్యాయంగా సహజ వనరులపై హక్కులు ప్రభుత్వం కల్పించాల్సినటువంటి హక్కులు అమలుపై శ్రద్ధ పెట్టడం లేదని రాబోయే రోజుల్లో ఆదివాసీల పోరాటాలను సరిచూడాల్సి వస్తుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కుంజా సీతారామయ్య కారం సుబ్బారావు, పోడియ లక్ష్మణ్, కారం సుందరయ్య, పూనం ప్రదీప్, కుంజ నాగిరెడ్డి, బాబు బుర్రయ్య, పాయం సీతారామయ్య, తెల్లం తమ్మయ్య, పుడియం జానీ, కుంజ సుధీర్, కోసం వీరయ్య, సోడే చిన్నమ్మి, సోడే కమలమ్మ, సోడే రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

వరి ఎదలో వేసిన పీఎండిఎస్ చేలను డిపిఎం ఎం శ్రావణ్ కుమార్ పరిశీలన

విశాలాంధ్ర-బలిజిపేట : మండలం వెంగాపురం, బర్లి గ్రామంలో ఏపీ సీఎస్ఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా డిపిఎం ఎం శ్రావణ్ కుమార్ వరి ఎదలో వేసిన పీఎండిఎస్ చేలను పరిశీలించి వరిలో కలుపు నివారణ కొరకు వరితో పాటు పప్పు జాతికి చెందిన నవధాన్యాలను తోటకూర గోంగూరలను వేసుకోవడం వలన అత్యుత్తమ ఫలితాలు కనబడుతున్నాయని వివరించారు. ఈ విధానము వలన కలుపు నివారణ చేయడమే కాకుండా ఆకుకూరల రూపంలో కొంత ఆర్థిక లబ్ధి రైతుకు చేకూరుతుందని, అలాగే ప్రధాన పంటకు కావలసిన సమిష్టి సూక్ష్మ పోషకాలు లభించడం ద్వారా చీడపీడల నివారణకు ఉపయోగపడి ఆరోగ్యమైన అధిక దిగుబడి పొందవచ్చని వివరించారు. వెంగాపురం గ్రామంలో డాక్టర్ శ్రీనివాస్ గారి పొలములో దేశీయ రకానికి చెందిన మైసూరు మల్లికా వరి రకాన్ని శ్రీవరి పద్ధతిలో అడుగు బై అడుగు దూరములో ఉడిపిస్తూ ఈ ఉడుపులో కూడా పీఎండిఎస్ వేయాలని సూచించారు. ఈ రకంగా వరుసలలో ఎదా లేదా ఉడుపు చేస్తూ పీఎండీఎస్ వేయడం వలన కలుపు నివారణతో పాటు దుబ్బులలో పిలకల శాతం పెరుగుతుందని, గాలి మరియు సూర్యరశ్మి తగలడం వలన చీడపీడలు ముఖ్యంగా సుడుదోమ రాకుండా నివారించవచ్చని పైరుకు కావలసిన జీవామృతాలు, ద్రావణాలు మరియు కషాయాలను సమపాలలో అతి సులువుగా స్ప్రే చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బలిజిపేట మండలం ఏవో శివ గణేష్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల ఇన్చార్జి లక్ష్మీ తిరుపతిరావు, పలువురు వీఏఏ లు, ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.

ఏడాదిపాలపై ఇంటింటి ప్రచారం ప్రభుత్వ విప్ టి జగదీశ్వరి

విశాలాంధ్ర-కొమరాడ: ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై నాగవల్లి ఆవల లాబేస్ తులసివలస గ్రామాల్లో బుధవారం నాడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విప్, తోయిక జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఆమె ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై కరపత్రాలు పంపిణీ చేసి, స్థానికంగా నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు, లాబేస్ మరియు తులసి వలస గ్రామాల్లో మంచినీ ట్యాంకులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తూర్పు డైరెక్టర్ శేఖర్ పాత్రుడు దేవకోటి వెంకట్ నాయుడు పొట్లూరి వెంకట్ నాయుడు ఏఎంసి డైరెక్టర్ నీరస శ్రీనివాసరావు ఎంపిటిసి సభ్యులు గంట వెంకట్ నాయుడు బిడ్డకి తమ్మయ్య, కేతిరెడ్డి అచ్యుతరావు మీసాల శశి భూసంరావు, మీసాల నాగేశ్వరరావు, ఎంపిటిసి ధర్మారావు, నాలి గుంపు స్వామి, వైయస్ సర్పంచ్ కే శంకర్రావు, సత్తిబాబు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బియ్యాలవలస లో సుపరిపాలన-తొలి అడుగు

విశాలాంధ్ర-కురుపాం: మండలం లోని బియ్యాలవలసలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన-తొలి అడుగు కురుపాం మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యం లో సర్పంచ్ పువ్వల అజారి సమక్షం లో నిర్వహించారు. ఈసందర్భంగా.ఇంటింటికి వెళ్ళిఈ ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాల గురించి వివరించారు.. ప్రభుత్వ పథకాలు వర్తించిన ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం మాకు మంచి చేస్తుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో కురుపాం క్లస్టర్ ఇన్చార్జ్ సుకేష్ చంద్ర పండా, కో - క్లస్టర్ సువ్వాన గోవిందరావు, మండల రైతు అధ్యక్షులు కర్రి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బలగ రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పువ్వల చిన్నారావు,వార్డు మెంబర్ కమిడి చంటి,బూత్ ఇన్చార్జ్ లు కొండగొర్రి భాస్కర్ రావు,సీర త్రినాథ, పల్లి సురేష్ ,గెంబలి నాగరాజు, దాన్నలా మురళి,గుర్రాల గవరయ్య, గౌడు రవి,కిల్లరి రమణ, తాడంగి శ్రీధర్, అర్థాపు రాజు, మహిళలు,అభిమానులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించిన ఏఎస్పీ,డిఆర్ఓ తదితర అధికారులు

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం జిల్లా కేంద్రంలో గల వన్ స్టాప్ సెంటర్ ను పార్వతీపురం సబ్ డివిజనల్ అధికారి అంకిత సురాన,జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలతలు కలిసి బుధవారం సందర్శించారు. వన్ స్టాప్(సఖి) కేంద్రంలోరికార్డులు తనిఖీ చేశారు. వన్ స్టాప్ సెంటర్ అందిస్తున్న సేవలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించి పోస్కో కేసులో బాధితురాలకు వన్ స్టాప్ కేంద్రం అందిస్తున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒన్ స్టాప్ కేంద్రంకు వచ్చే బాధితురాలకు ఇచ్చే షెల్టర్ వివరాలు, పాక్సో చట్టం క్రింద అందిన నష్టపరిహారం వివరాలు, ఇప్పటి వరకు ఎంత మందికి అందించింది తదితర వివరాలు అడిగి తెలుసుకొన్నారు. కేంద్రం నుంచి ఇప్పటి వరకు అందించిన సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పని చేసే ప్రదేశంలో మహిళల రక్షణ కోసం ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు, లోకల్ కంప్లైంట్ కమిటీల ఏర్పాటు కోసం తెలుసుకొన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 435 కమిటీలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీల నుండి ప్రతీ నెల నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. మహిళలు కార్యాలయంలో నిర్భయంగా పని చేసుకునేలా ఇంటర్నల్ కమిటీలు పని చేయాలని తెలిపారు. ప్రీమేరిటల్ కౌన్సిలింగ్ కోసం అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా.టి కనకదుర్గ, మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

విశాలాంధ్ర-జియ్యమ్మవలస: మండల పరిధిలో గల పలు ఎరువుల దుకాణాలపై బుధవారం విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీలు చేశారు చినమేరంగి లో గల అన్నపూర్ణ ఏజెన్సీ ఎరువుల దుకాణం పై తనిఖీల నిర్వహించగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి ఎరువుల నిల్వలను చూశారు స్టాక్ బోర్డ్ వివరములు అడిగి తెలుసుకున్నారు అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు ఈ షాపులో 12.5 మెట్రిక్ టన్నుల ఎరువులు స్టాక్ అమ్మకాలు నిలిపివేయడం జరిగిందని అన్నారు తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు అమ్మకాలు జరపరాదని వారు సూచించారు ఈ తనిఖీల్లో విజిలెన్స్ సిఐ పి.రామయ్య వ్యవసాయ సహాయ సంచాలకులు చంద్రశేఖర రావు మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు పుష్పశ్రీవాణి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-కురుపాం: మండలములోని ఉరిడి పంచాయితీ బొడ్డమనుగూడ గ్రామంలో ఇటీవల ఇటికి బట్టి గొయ్యిలో ఇద్దర మ్మాయిలు దిగిపోయి మరణించిన అమ్మాయిల కుటుంబాలకు మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి ఒక్కో కుటుంబానికీ పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఆ మొత్తం ను వైయస్సార్ నాయకులు మండల కన్వీనర్ ఇంటికుప్పల గౌరీ శంకర్ ఎంపీటీసీ గుదారి విద్యా రాణి మాజీ ఎంపీపీ ఆనిమి ఇంద్ర కుమారి వైస్ ఎంపీపీ ఆరిక రంగారావు రేపు సత్తిబాబు ఇంటికుప్పల రామకృష్ణారావు. అప్పన్న గుడారామారావు. రాజారావు. శేఖరు తదితరులు పాల్గొన్నారు.

రసాయన శాస్త్రం అధ్యాపక పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-వి ఆర్ పురం: అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న రసాయన శాస్త్రం అధ్యాపక పోస్టును లిఅతిథిలి అధ్యాపకుల ద్వారా భర్తీచేయాలని గౌరవ ఇంటర్ విద్యా కమిషనర్ బుధవారం ఆదేశాల మేరకు. ఈ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులలో అర్హత గల పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి 50% శాతం మార్కులు కలిగి ఉండి, బోధన అనుభవం కలిగి ఉండాలని, పదవి విరమణ పొందిన, ప్రిన్సిపల్స్, జే.ఎల్స్, స్కూల్ అసిస్టెంట్స్, ప్రొఫెసర్స్ దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన వారు లేనిచో నిరుద్యోగ అభ్యర్థులచే పోస్ట్ గ్రాడ్యుయేట్ చేసిన వారిచే భర్తీ చేయాలని. ప్రిన్సిపల్ ఎస్.సాయి రమణ ఓ పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

ఎంపీపీ చేతుల మీదుగా ఎరువులు పంపిణీ

విశాలాంధ్ర-కొమరాడ: రాబోయే ఖరీఫ్ సీజన్లో భాగంగా బుధవారం ఎంపీపీ శెట్టి శ్యామల చేతుల మీదుగా మాదలింగి రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఎరువులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో ఏ ఒక్క రైతు కూడా ఇబ్బంది పడకుండా ప్రతి ఒక్క రైతుకు ఎరువులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు ప్రతి రైతుకు ప్రతి ఎకరాకు ఎరువులు సరఫరా చేయాలనే సకాలంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో మాగలింగి సర్పంచ్ తుమరాడ కళావతి తొడుము సర్పంచ్ యోగి రెడ్డి సింహాచలం వ్యవసాయ శాఖ సిబ్బంది కే తులసి భాయ్ రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై చేసిన అనుచిత పోస్టులపై కేసు నమోదు



విశాలాంధ్ర-జియ్యమ్మ వలస : కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరిపై సోషల్ మీడియా లో అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ మహిళా విభాగం కార్యకర్త ఎత్తిలి మణి పై జియ్యమ్మ వలస పోలీస్ స్టేషన్ లో మంగళవారం రాత్రి కేసు నమోదయింది. జియ్యమ్మ వలస పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్ ప్రశాంత్కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టినందుకు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు దీనిపై తురక నాయుడు వలస గ్రామానికి చెందిన ఎత్తిలి మణిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమన్నారు నిందితురాలిని పోలీస్ స్టేషన్ కి పిలిపించి విచారించడం జరిగిందని ఎస్సై ప్రశాంత్ కుమార్ అన్నారు.